# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 22.09.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## 'ఇందిరమ్మ' నిబంధనలు సడలింపు : పొంగులేటి



**హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడించారు. బేస్‌మెంట్ లేదా పైస్థాయికి చేరిన ఇండ్లకు వన్‌టైమ్ ద్వారా క్లియరెన్స్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎల్-3 నుంచి ఎల్-1 కేసులకు ఒకే సారి ప్రత్యేక అనుమతి కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. అర్హత ఉన్న నిర్మాణాల్లో నిధుల విడుదలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సడలింపు ఒక్కసారి మాత్రమే వర్తిస్తుందని, భవిష్యత్తులో ఎల్-3 మంజూరుకు దీనిని ప్రాతిపదికగా పరిగణించరాదని స్పష్టంచేశారు.

## గ్రీన్‌చానల్లో నిధులిస్తున్నా
# పనులు వేగంగా జరగట్లేదేం?

- రాబోయే నెల రోజులూ 24 గంటలూ పని
- వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిపై సీఎం రేవంత్ సమీక్ష

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి గ్రీన్ చానల్‌లో నిధులు మంజూరు చేస్తున్నా పనులు వేగంగా ఎందుకు జరగడం లేదని అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే 30 రోజులూ 24 గం టలూ పనులు జరగాలని, ఆ మేరకు వర్క్ షెడ్యూల్ తయారు చేసుకుని ముందుకు వెళ్లాలని నిర్దేశించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంపై సోమవారం రాత్రి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎంవో అధికారులు నిరంతరం క్షేత్రస్థాయికి వెళ్లి సమీక్ష చేయాలని, ప్రత్యేక అధికారులను నియమించి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ప్రతి పనికి ఒక ప్రత్యేక అధికారికి బాధ్యత అప్పగించాలని, ఇక నుంచి ప్రతి రోజు కలెక్టర్ ఆస్పత్రి పనులను పర్యవేక్షించాలని ఆదేశిం చారు.సనత్ నగర్ టిమ్స్ తరహాలో వరంగల్‌లోనూ త్వరలోనే ఓపీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని, ఆస్పత్రి చుట్టూ మంచి వాతావరణం ఉండేలా పరిసరాల్ని తీర్చిదిద్దాలని సూచించారు.



8లో..

## మీ లెక్కలు
# కూడా తేలుస్తాం

- కాంగ్రెస్ నేతల ఆస్తుల వద్దకు బీఆర్ఎస్
- బస్సుయాత్ర చేపట్టనున్న గులాబీ నేతలు?
- ప్రతిపక్ష పార్టీ కౌంటర్ ప్లాన్

బీఆర్ఎస్ కీలక నేతలు భారీగా ఆస్తులు కూడబెట్టారంటూ వారి ఫాం హౌ స్‌ల వద్దకు వెళుతున్న అధికార కాంగ్రెస్ నేతల చర్యలకు.. ప్రతిపక్ష పార్టీ కౌంటర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. తాము కూడా కాంగ్రెస్ కీలక నేతల ఆస్తు ల వద్దకు వెళ్లాలని యోచిస్తోంది.



8లో..

# హెల్త్ ఇన్నోవేషన్స్ కేంద్రంగా తెలంగాణ

- టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- కొత్త తరహా ఆలోచనలకు అండగా ప్రభుత్వం
- ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

దేశంలోనే హెల్త్ ఇన్నోవేషన్స్ కు ప్రధాన కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మం త్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరా బాద్‌లో ఇప్పటికే ఉన్న ఐటీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలు, స్టార్టప్‌ల సామర్థ్యాల ను హెల్త్ కేర్‌తో సమర్థవంతంగా అనుసంధానం చేసే కాంప్రహెన్సివ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టంను రా ష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

8లో..



## అరెస్టుకు
# కారణాలు తెలపాల్సిందే

- లిఖితపూర్వకంగా, వారికి అర్థమయ్యే భాషలో ఉండాలి
- పీఎంఎల్ఏ, యూఏపీఏ కేసులకూ ఇది వర్తిస్తుంది
- దర్యాప్తు సంస్థలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 :** అరెస్టు చేసే సమయంలో అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, ఆ వ్యక్తికి అర్థమయ్యే భాషలో తెలియచేయాలని సుప్రీంకోర్టు ఒక కీలక తీర్పులో దర్యాప్తు సంస్థలను ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఒక కేసులో తీర్పును వెలువరిస్తూ అరెస్టు చేసిన సమయంలో దర్యాప్తు సంస్థ ఆ వ్యక్తికి అరెస్టుకు గల కారణాలను తప్పని సరిగా తెలియచేయాలి. అంతేగాకుండా ఆ వివరాలు లిఖిత పూర్వ కంగా, సదరు వ్యక్తికి అర్థమయ్యే భాషలోనూ ఉండాలి అని పేర్కొంది. రాజ్యాంగంలోని 22(1) అధికరణను ప్రస్తావిస్తూ



అరెస్టుకు గల కారణాలను తెలియచేయకుండా ఏ వ్యక్తినీ నిర్బంధించకూడదని, నేర స్వభాగం లేదా తీవ్రతతో సంబంధం లేకుండా ఈ రక్షణ అత్యంత పవిత్ర మైనదని న్యా యస్థానం పేర్కొంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్(పీఎంఎల్ఏ), అన్‌లాఫుల్ యా క్టివిటీస్(ప్రివెన్షన్) యాక్ట్(యూ ఏపీఏ) వంటి ప్రత్యేక చట్టాల కింద జరిగే అరెస్టులకు కూడా ఈ నిబం ధన వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 22(1) అధికరణ ఉల్లంఘన కారణంగా విడుదలైన వ్యక్తిని తిరిగి అరెస్టు చేయడానికి సంబంధించి కూడా కోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. పోలీసులు ముందుగా జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట దరఖాస్తు సమర్పించి, వారి అనుమతి పొందాలని న్యాయస్థానం పేర్కొంది. మళ్లీ అరెస్టు చేయడానికి దరఖాస్తు దాఖలు చేసే ముందే అరెస్టుకు సంబంధించిన కారణాలను లిఖిత పూర్వకంగా అందిచాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే ఆ దరఖా స్తుపై మొదట అరెస్టు చేసిన పోలీసు అధి కారికి తక్షణ పైఅధికారి ఆమోదం కూడా ఉండాలని కోర్టు పేర్కొంది. అసలు అరెస్టు సమ యంలో అరె స్టుకు గల కారణాలను ఎందుకు తెలియచేయలేదో ఆ దరఖాస్తులో వివరించాలని జస్టిస్ భుయాన్ పేర్కొన్నారు. 22(1) అధికరణను ఉల్లంఘించి ప్రాథమికంగా అరెస్టు చేయడానికి బాధ్యులైన పోలీసు అధికారిపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కూడా న్యాయస్థానం ఆదేశించింది.

## చెన్నై సూపర్ కింగ్స్
# హెడ్‌కోచ్‌గా జహీర్ ఖాన్

ఐపీఎల్ 2027 కోసం జట్టు కీలక నిర్ణయం



వివరాలు...5లో..




# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కాపాడాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్**

**వాస్తవం : భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమకారుడిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా బాపూజీ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ శాలీ



సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, సేరు కుమారస్వామి, దాసరి సుదర్శన్, కుసుమ కృష్ణమోహన్, పాసికంటి శ్రీనివాస్, గుండా వీరస్వామి, పుల్లె రాజేశం, ఎల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో

# అన్నదానం మహోన్నత సేవ

**ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ**

**వాస్తవం : మాడుగులపల్లి:**

మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం, ఇసుక భావి గూడెంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ,మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు తనయుడు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మరియు సిద్ధార్థ ముందుగా వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్నదానం మన సంస్కృతి, సంప్రదాయాల్లో అత్యున్నతమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో పండుగలను నిర్వహించడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం స్ఫూర్తిదాయకమన్నారు.అనన్య వెంచర్ నిర్వాహకులు భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహించడం పట్ల ఎమ్మెల్సీ అభినందనలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు.నిమ్మల నవీన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, సీత్యా తండా సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న, మాజీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ, తంగెళ్ళ సీతారాం రెడ్డి, నకిరేకంటి రాబర్ట్, ఎర్రమళ్ళ దినేష్,చిట్టిపోలు వెంకటేశ్వర్లు,నర్రా ముకేష్ చౌదరి,గుడుగుంట్ల గణేష్,కందగట్ల అశోక్,శ్రావణ్,ఎండి అలీం,గుండా రాంబాబు, గందే రాములు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి డీజేలకు అనుమతి లేదు

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు వర్ధన్నపేట మండలంలోని గ్రామాల్లో పోలీసుల హెచ్చరిక**

**వాస్తవం : వర్ధన్నపేట**

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని వర్ధన్నపేట పోలీసులు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతులు లేవని వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబా స్పష్టం చేశారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వహించే నిమజ్జన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలపై దృష్టి సారించారు. గ్రామాల్లో నిమజ్జన ఊరేగింపులు నిర్వహించే నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ సూచించారు.డీజేలతో అధిక శబ్దం చేయడం, ఊరేగింపుల్లో నిబంధనలు ఉల్లంఘించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.ప్రతి గ్రామంలోని వినాయక ఉత్సవ కమిటీలు నిమజ్జనానికి సంబంధించిన వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేసి, సూచించిన మార్గాలు మరియు భద్రతా నిబంధనలను పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. విద్యుత్ తీగలు, ట్రాఫిక్, నిమజ్జన ప్రాంతాల్లో భద్రత వంటి అంశాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు భక్తి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యమని, పోలీసుల సూచనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సాయిబాబా స్పష్టం చేశారు.



దీంతో మండలంలోని వినాయక ఉత్సవ కమిటీలు పోలీసుల ఆదేశాలను పాటిస్తూ నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

# బిర్యానీ ప్లేట్‌లో ఈగ..మనోహ హోటల్‌లో కలకలం

**ఆహార పరిశుభ్రతపై కస్టమర్ల ఆందోళన హోటల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**వాస్తవం : మనోహరాబాద్:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని మనోహ హోటల్‌లో బిర్యానీ తింటున్న కస్టమర్లకు చేదు అనుభవం ఎదురైనట్లు సమాచారం.బిర్యానీలో ఈగ కనిపించిందని కస్టమర్లు ఆరోపించడంతో హోటల్‌లో ఆహార పరిశుభ్రతపై చర్చకు దారితీసింది.కస్టమర్లు తెలిపిన వివరాల ప్రకారం..ఆదివారం రాత్రి బిర్యానీ ఆర్డర్ చేసి తింటుండగా ఆహారంలో ఈగ కనిపించడంతో వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బయట భోజనం చేసేందుకు వచ్చే ప్రజలకు నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందించాల్సిన బాధ్యత హోటల్ యాజమాన్యంపై ఉందని వారు పేర్కొన్నారు.ఆహార పదార్థాల తయారీ,వంటగది నిర్వహణ,ఆహారాన్ని భద్రపరిచే విధానం,హోటల్ పరిసరాల పరిశుభ్రతపై సంబంధిత అధికారులు ప్రత్యే కంగా దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. చిన్న పాటి నిర్లక్ష్యం కూడా ఆహారం కలుషితం కావడానికి కారణమయ్యే అవకాశం ఉన్నందున హోటళ్లలో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసు కోవాలని వారు అంటున్నారు.ఆహార భద్రత అధికారుల తనిఖీకి డిమాండ్ కస్టమర్లు చేసిన ఆరోపణల నేపథ్యంలో సంబంధిత ఆహార భద్రత అధికారులు హోటల్‌ను తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని స్థానికులు కోరు తున్నారు.ఆహార నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాల్లో లోపా లు ఉన్నాయా అనే విషయాన్ని అధికారులు పరిశీలిం చాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే,ఈ ఘటనకు సం బంధించి హోటల్ యాజమాన్యం వివరణ,అధికారుల తనిఖీ నివేదిక ఇంకా వెలువడాల్సి ఉంది.కస్టమర్లు చేసిన ఆరోపణలు నిజమా కాదా అనేది అధికారిక పరిశీలన అనంతరం స్పష్టమ




వుతుంది.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం, ప్రజల హక్కుల కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్, ఉపాధ్యక్షులు గాజుల దేవదాస్, సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ సుదర్శన్, యువజన సంఘం అధ్యక్షులు దోమల భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పోతు ఆంజనేయులు, నాయకులు వనం ఎల్లయ్య, ఆడెపు గంగారం, గోస్కే దేవదాస్, సిద్ధిరాములు, లక్ష్మీనారాయణ, రాజేశం పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలో రాణించాలి



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్‌కి హాజరై విద్యార్థుల కోసం రూ.50,000 విలువైన క్రీడల ఆటల సామాగ్రి ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనుగందుల నరసింహులు అందజేశారు. ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనుగందుల నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎప్పుడూ ఫోన్లు పట్టుకుని సమయం వృథా చేయకుండా చదువుపై, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని సర్పంచ్ ఎనుగందుల నరసింహులు అన్నారు.

## మండల స్థాయి ప్రజావాణి



**వాస్తవం: మాడుగులపల్లి:** మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వంశీధర్ అధ్యక్షతన జరిగింది ఈ యొక్క ప్రజావాణి కార్యక్రమానికి మండల వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి గ్రీవెన్స్ డే లో భాగంగా జరిగినటువంటి కార్యక్రమానికి మూడు రెవిన్యూ సమస్యల దరఖాస్తులు వచ్చాయని ఆ దరఖాస్తులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఎంపీడీవో జి. వంశీధర్ తెలిపారు.

## గణనాథుని పూజలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు



**వాస్తవం : మాడుగులపల్లి:** మండల పరిధిలోని సీత్యాతండా గ్రామపంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న దంపతులు కుటుంబ సమేతంగా విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడికి పూలు, పండ్లు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి గ్రామ ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని కోరుకున్నామని తెలిపారు.

## ఎల్లారెడ్డి మండల కేంద్రంలో అంగన్వాడి పోషక మాసం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంగన్వాడి పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు చిన్న పిల్లలను పోషక ఆహారము అందించాలని చిన్నారి పిల్లల తల్లిదండ్రులకు సూచించారు పిల్లలకు ఎలాంటి వసతులు తక్కువ ఉన్న మేము ఏర్పాటు చేస్తామని ఈవో సర్పంచ్ అంగన్వాడి టీచర్లకు సూచించారు.

# నెల రోజులుగా నీటి లీకేజీ

**పట్టించుకునే నాథుడే లేడా?**
**లీకేజీ కొనసాగుతున్నా చర్యలు ఎందుకు లేవు?**
**తాగునీరు వృథా అవుతున్నా పట్టింపులేని సింగరేణి అధికారులు**

**వాస్తవం : గోదావరిఖని**



గోదావరిఖని నగరంలోని ప్రధాన చౌరస్తాలో నీటి పైపులైన్ లీకేజీ సమస్య గత నెల రోజులుగా కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి పైపులైన్ నుంచి నీరు నిరంతరం లీకవుతూ రహదారిపైకి చేరుతుండటంతో తాగు నీరు వృథా అవుతున్న పరిస్థితి నెలకొంది.ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని లీకేజీ కారణంగా రహదారి దెబ్బతినడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత కాలంగా సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు నీటి వృథాను అరికట్టి పైపులైన్ లీకేజీని వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# క్షయ రహితంగా జిల్లాగా తీర్చిదిద్దుదాం

**రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.అశోక్ కుమార్**

**వాస్తవం : భూపాలపల్లి**



జిల్లాను క్షయ (టిబి) వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉచిత స్క్రీనింగ్ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అశోక్ కుమార్ కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎక్స్‌రే, తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా మందులు, చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. గని కార్మికులు, మురికివాడల ప్రజలు, షుగర్, హెచ్ఐవీ బాధితులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. 'ప్రతి ఉద్యోగి ఒక వ్యాధిగ్రస్తుడిని దత్తత తీసుకోవాలి' అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కంకర పోశారు..రోడ్డు మరిచిపోయారు

**ఖాదర్‌పేట- గొల్లపల్లి రహదారి పనులు ఎప్పుడు పూర్తవుతాయో?**

**వాస్తవం : చెన్నారావుపేట**



చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట నుంచి గొల్లపల్లి వరకు రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా కంకర పోసి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకర పోసి రోజులు గడుస్తున్నా రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.రోడ్డుపై కంకర చెదిరిపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కురిసే సమయంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."కంకర పోశారు.. రోడ్డు వేయడం మరిచిపోయారు" అంటూ ప్రజలు సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఖాదర్‌పేట--గొల్లపల్లి రహదారి పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## బీసీ మహిళలకు స్వయం ఉపాధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**మాజీ కౌన్సిలర్ నాని**

**వాస్తవం : అందోల్**



బీసీ మహిళలకు స్వయం ఉపాధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అం దోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాని అన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో బృహత్తర పథకాలను ప్రవేశపె ట్టిందని అవి ఎంతో సాఫీగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం బీసీ మహిళల కోసం ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పథకం ప్రవేశపె డుతుందని తెలిపారు. అర్హులైన మహిళలు ఈ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసు కోవాలి అన్నారు. దీనికోసం మహిళలు ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, ఆదాయ ధ్రువ పత్రం, జత చేసి సకాలంలో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం|| 9618616110

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం :రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వర పరిష్కారం చూపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ అండ్ గొల్లపల్లి బస్టాండ్ ఆవరణంలో కిరాణా షాపులు, బేకరీ షాపుల్లో పోలీసులు మరియు డాగ్ స్క్వాడ్‌తో తని ఖీలు నిర్వహించారు. వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కిరాణా షాపులు, బేకరీ, మరియు ఇతరత్రా షాపులలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లయితే షాపు యజమానులపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు, ఈ యొక్క తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ బృందంతో కానిస్టేబుల్ సదుర్ల సతీష్ వారి వెంట ఉన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సహాయపడుదాం

**అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్ పర్సన్ : తోట లహరి**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ పట్టణం 20వ వార్డ్ అంబేద్కర్ నగర్ నివాసి పెంట గౌతమ్ కుమార్ సోమవారం మరణించారని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించమని స్థానికులు పెంట స్వరుణ్ ట్రస్ట్ నెంబర్‌కు ఫోన్ చేసి విష యం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి -రాజేష్ దంపతులు అన్నారు,అనంతరం లహరి-రాజేష్ మాట్లాడుతూ.... వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తు ఎవరైనా మరణిస్తే వారికి సం బంధిత వెక్తులు గానీ, స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే వారి కుటుంబ సభ్యులకు 15మందికి సరిపడా భోజనన్ని సకాలంలో ఉచితంగా పంపించడం జరుగుతున్నదని అన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**వేములవాడ రూరల్ ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి**



**వాస్తవం : వేములవాడ**

వినాయక నవరాత్రుల ను ప్రశాంతంగా భక్తితో జరుపుకుంటున్నారని, గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని వేములవాడ రూరల్ ఎస్ఐ కె ప్రశాంత్ నిర్వహకులకు సూచించారు.శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం, హన్మాజిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండ పాలను సోమవారం వేములవాడ రూరల్ ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో మాట్లాడి, నిమజ్జనం రోజు సమయ పాలన పాటించి ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘా తం కలిగేలా ప్రవర్తిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, కేసులు అయిన తర్వాత బాధపడటం కంటే చట్ట పరిధిలో ఉండటం మంచిదని సూచించారు. ప్రతీ గ్రామం లో గతం లో వినాయక నిమజ్జనం సందర్భంగా న్యూసెన్స్ చేసిన వారిని, ఇప్పుడు కూడా కొంత మందిని గుర్తించామని, వారి పై నిఘా పెట్టటం జరిగిందని, అట్టి వారు జాగ్రత్త గా ఉండాలని హెచ్చరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అభినందనీయం

**,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి**



**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ :** కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అందిస్తున్న సహకారం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు.కళాశాలలో విద్యార్థులకు అవస రమైన మౌలిక వసతుల కల్పనతో పాటు కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కళాశాల తరఫున లేఖను అందజేశారు. కళాశాల అభివృ ద్ధికి ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారం విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందించాలని ఆమె కోరారు.

# చందుర్తి సింగిల్ విండో పాలకవర్గం ప్రమాణస్వీకారం

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి సింగిల్ విండో పాలకవర్గాన్ని నియమించగా సోమవారం చైర్మన్, డైరెక్టర్ లుగా ముఖ్య కార్యాచరణ అధికారి శ్రీ వర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. విధుల్లోకి చేర్చారు. చందుర్తి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా గసికంటి ప్రభాకర్, పాలక వర్గం 12 డైరెక్టర్ లు బాధ్యతలు స్వీకరించారు. తమపై నమ్మకంగా చందుర్తి సింగిల్ విండో పాలకవర్గాన్ని నియమించగా రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని చైర్మన్ గసికంటి ప్రభాకర్, డైరెక్టర్ లు హామీ ఇచ్చారు. సనుగుల సింగిల్ విండో పాలకవర్గం ప్రమాణ స్వీకారం చందుర్తి మండలం సనుగుల సింగిల్ విండో నూతన పాలకవర్గం నియమించగా సోమవారం చైర్మన్ గా ఏగోళం శ్రీనివాస్, 13 డైరెక్టర్ లను సోమవారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. సింగిల్ విండో ముఖ్య కార్యాచరణ అధికారి శ్రీ వర్ధన్ అధ్యక్షతన నూతన సింగిల్ విండో ప్రమాణస్వీకారం నిర్వహించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుంద రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తమపై నమ్మకంగా నియమించినందుకు బాధ్యతగా వహిస్తు రైతుల కోసం కృషి చేస్తామని సింగిల్ విండో పాలక వర్గం హామీ ఇచ్చారు.





## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి యం లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించిన 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే. సురేఖ, ప్రధానోపాధ్యాయులు సుభాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్జీ త్రీ ఓసిపి 2,ఏఎల్పిలో

# అవసరమైన రక్షణ పరికరాలను సమకూర్చాలి

**ఆర్జీ త్రీ బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి**

**వాస్తవం : రామగిరి**

సోమవారం ఆర్జీ త్రీ ఓసిపి 2,ఏఎల్పి లో అవసరమైన రక్షణ పరికరాలను,రక్షణ ఉత్పత్తికి సంబంధించిన డ్రిల్,రాడ్స్,డ్రిల్ బిట్స్,గిరిమిట్లు టెక్నీషన్లకు అవసరమైన టూల్స్,బూట్లు, ట్రౌజ్, లాకర్లను ఓపెన్ కాస్ట్ లలో ఉత్పత్తికి సంబంధించిన దోజర్స్,గ్రేడర్స్,శవల్స్ వాటి విడిభాగాలను,సేఫ్టీకి సంబంధించిన అన్నింటిని సమకూర్చాలని ఆర్జీ త్రీ అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో సంబంధిత అధికారుల ద్వారా జిఎం లకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ త్రీ బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి,అదనపు కార్యదర్శి డి.టి.రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంజిత్,ఫిట్ కార్యదర్శులు గంగాధర్,సురేష్, మల్లేష్,పోశం నక్క రమేష్,అన్ని కమిటీల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

జాతీయ పోటీలకు ఎంపికైన మైలార్దేవ్పల్లి మహావీర్ ఉషు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు. ఈనెల 19 నుండి 20 వరకు మహబూబాబాద్ జిల్లాకు చెందిన అమేచర్ ఉషు అసోసియేషన్ ఆధ్వర్యంలో నాల్గవ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ ఉషూ ఛాంపియన్షిప్-2026 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో శ్రీశాంత్, వైష్ణవి, నిహారిక గోల్డ్ మెడల్ సాధించారు. నీరజ్, ప్రణవ్ సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. ఈ అర్హతతో జాతీయ పోటీలకు అకాడమీ విద్యార్థులు ఎంపికయ్యారని కోచ్ సంతోష్ యాదవ్ తెలిపారు. చెన్నైలోని జెపి కాలేజీలో అక్టోబర్ 28 నుండి నవంబర్ 2 వరకు జరిగే ఛాంపియన్షిప్ పోటీలలో వీరు పాల్గొననున్నట్లు సూచించారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**వాస్తవం : బెజ్జంకి**

మండలంలోని బేగంపేట,గూడెం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను సోమవారం మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. రసమయి బాలకిషన్ వెంట మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, కనగండ్ల తిరుపతి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, మానకొండూరు సోషల్ మీడియా ఇంచార్జ్ ఎల శేఖర్ బాబు, గూడెం ఉపసర్పంచ్ యాలాల పరుశురాం, కొరివి తిరుపతి, బుర్ర అంజయ్య గౌడ్, బెజ్జంకి శంకర్, పోచయ్య, శ్రీనివాస్ గౌడ్, జనగాం రాజ్ కుమార్, కనకయ్య గౌడుగు, కనకయ్య, ముత్యాల వెంకటరెడ్డి,గౌరయ్య,తిరుపతి,సుధాకర్,మల్లేశం,బెజ్జంకి రఘు, బెజ్జంకి రాజమల్లు, బాబు, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



### అన్నపూర్ణేశ్వరుడిగా

# దర్శనమిస్తున్న సిద్ధి గణపతి



**వాస్తవం : పటాన్ చెరు**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి గణపతి వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు ఎనిమిదవ రోజు అన్నపూర్ణేశ్వరుడిగా దర్శనమిస్తున్న సిద్ధి గణపతి అనంతరం ఉదయం పంచామృత అభిషేకం విశేషాలంకరణ హోమం నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో ఈఓ లావణ్య జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆలయ సిబ్బంది , అర్చకులు ఉత్సవ కమిటీ సభ్యులు పట్లోళ్ల లక్ష్మారెడ్డి, సాయి గణేష్, సతీష్ కుమార్, మురళి గౌడ్, సంతోష్, ప్రభు ,శివ రాములు, రాజేష్, ముకుంద రెడ్డి, నారాయణరెడ్డి, మహేష్ ,కృష్ణ, శ్రీనివాస్, రత్న ,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ,ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి యు వైభవోత్సవాన్ని విజయవంతం చేయాలి

**80 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ**

**వాస్తవం : బెజ్జంకి**

ఈనెల 27న హైదరాబాదులోని నాగోల్లో గల శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించే ఎస్టీయు 80 వసంతాల వైభవోత్సవాన్ని అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు మాడ శ్రీధర్ పిలుపుని చ్చారు.సోమవారం మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ 80 వసంతాల పోస్టర్ను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా మాడ శ్రీధర్ మాట్లాడుతూ గత ఎనిమిది దశాబ్దాలుగా ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాడుతూ అనేక సమస్యలకు పరిష్కారాలు సాధించిన ఘనత ఎస్టియుకు దక్కుతుందన్నారు.1946 లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంగా ఏర్పడి ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ వయసు 55 నుండి 58 సంవత్సరాలకు పెంపు, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు,అప్రెంటిస్ రద్దు వంటి అనేక సౌకర్యాలను సాధించిన ఘనత ఎస్టియు దక్కిందని వివరించారు. ఎస్ టి యు వైభవోత్సవాన్ని రాష్ట్రంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి రామంచ రవీందర్, మండల శాఖ అధ్యక్షులు నా రోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి యాలాల రాజమల్లు, ఉపాధ్యక్షులు కే సతీష్ కుమార్, వెన్న చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

### 19 ఫిర్యాదులు స్వీకరణ

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.జిల్లా పోలీసు కార్యాల యంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.

# జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయం సుదర్శన

**వాస్తవం : సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా ప్రోగ్రాం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రస్తుత స్థితి, లక్ష్యాల సాధన, కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ప్రోగ్రాం అధికారుల నుంచి డైరెక్టర్ సమీక్షించారు.ప్రతి కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యాల మేరకు సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కింద అందుతున్న సేవలను ప్రజలకు విస్తృతంగా చేరేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారులు డాక్టర్ నాగేందర్ బాబు, డాక్టర్ రామారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ నయీమ్ జహా, పాల్గొన్నారు.

### అంకుసాపూర్‌లో

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**వాస్తవం : తంగళ్ళపల్లి**

అంకుసాపూర్ గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమం.కళాకారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బ్యాంక్ సిబ్బంది .డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించే విధానాలు, ఆర్థిక లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించిన కళాకారులూ ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆలీ, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు,గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాసరెడ్డి,వార్డు సభ్యులు సావణపల్లి బాలయ్య, రేగుల రాజు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ రాజయ్యతో పాటు పలువురు గ్రామస్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

### చెన్నై సూపర్ కింగ్స్

# హెడ్‌కోచ్‌గా జహీర్ ఖాన్

**ఐపీఎల్ 2027 కోసం జట్టు కీలక నిర్ణయం**

**ఢిల్లీ :** ఐపీఎల్‌లో ప్రధాన జట్టుగా ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు ప్రధాన కోచ్‌గా ఇండియన్ మాజీ బౌలర్ జహీర్ ఖాన్‌ను నియమించింది. రాబోయే ఐపీఎల్ 2027 సీజన్ కోసం జహీర్‌ఖాన్ జట్టుకు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ మేరకు జట్టు యాజమాన్యం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇంతకుముందు ఈ జట్టుకు కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యవహరించారు. ఇప్పుడు ఆయన స్థానంలో జహీర్‌ను ఎంపిక చేశారు. ఇప్పటివరకు 16 ఐపీఎల్ టోర్నీలలో పాల్గొన్న సీఎస్‌కే.. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. అయితే, కొంతకాలంగా సీఎస్‌కే అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతోంది. గతంలో ఎమ్మెస్ ధోని నాయకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. చివరగా 2023లో ధోని నాయకత్వంలోనే ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తర్వాత నుంచి జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా మారాడు. కానీ, అనుకున్న స్థాయిలో జట్టు ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోయింది.ఈ ఏడాది జరిగిన సీజన్‌లో సీఎస్‌కే పేలవ ప్రదర్శన చేసింది. ఆడిన 14 మ్యాచుల్లో ఆరు మ్యాచులు మాత్రమే గెలిచింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. నాకౌట్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. దీంతో జట్టును వచ్చే సీజన్ కోసం మరింత బలంగా మార్చాలని యాజమాన్యం భావించింది. అందుకు తగ్గట్లే జట్టులో మార్పులు చేస్తోంది. అందుకోసమే హెడ్ కోచ్‌గా ఫ్లెమింగ్‌ను తొలగించి జహీర్ ఖాన్‌ను నియమించింది. ఐపీఎల్ 2027 సీజన్‌లో జహీర్ ఖాన్ జట్టును ఎలా నడిపిస్తాడో చూడాలి.

# మాకొద్దు ఈ మున్సిపల్ కమిషనర్

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ..జిల్లా కలెక్టర్‌కి మున్సిపల్ కమిషనర్ని సస్పెండ్ చేయాలని వినతి పత్రం అందజేత

### మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ను సస్పెండ్ చేసే వరకు మా పోరాటం ఆగదు "పైడిమల్ల నర్సింగ్ "

### జిల్లా చైర్మన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ..మంచిర్యాల జిల్లా మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకుని, విధుల నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్‌కి మెమోరండం అందించారు.ఈ సందర్భంగా..కలెక్టర్‌ఈ విషయంపై స్పందిస్తూ.. ఎంపీ ఫ్లెక్సీలు తొలగించిన అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎంతటి వారైనా.. ఊరుకునేదే లేదన్నారు.ఈ సందర్భంగా..నర్సింగ్ మాట్లాడుతూ..మంచిర్యాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన యం పి వంశీకృష్ణ కి స్వాగతంగా ఫ్లెక్సీలు, కటౌట్స్ ఏర్పాటు చేశారు. వాటిని మున్సిపల్ కమిషనర్ రాత్రికి – రాత్రే ..తొలగించినందున వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.లేనిపక్షంలో స్టేట్ ఎస్సీ కమిషన్, నేషనల్ ఎస్సీ కమిషన్ కి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు.నిన్న కొందరు అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ..ఎంపి నియోజకవర్గాలకు వస్తలేదని మాట్లాడారు. ఎంపీ కుటుంబం అంటేనే వారి తాత, తండ్రి అందరూ.. దళితుల అభ్యున్నతి కోసం, నియోజకవర్గాల అభివృద్ధి కోసం, ముఖ్యంగా దళిత వర్గాలను అక్కున చేర్చుకొని, వారి సమస్యలను నిరంతరం పరిష్కరిస్తుంటారని, కాకా కుటుంబం అంటేనే ప్రతి గ్రామంలో అభిమానులు ఉంటారు .ఎన్నో గ్రామాలకు స్వచ్ఛందంగా త్రాగునీటి కోసం బోర్లు, బావులు వేయించారని, స్కూళ్లలో విద్యార్థుల కోసం బెంచీలు ,స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంచి పెట్టిన చరిత్ర కాక కుటుంబానిది ,ఇంకా కొందరు నాయకులు కాక కుటుంబ ప్రోత్సాహంతో..ఈరోజు గొప్ప రాజకీయ నాయకుడిగా చలామనౌతు, వారే నేడు ఎంపీపై కామెంట్స్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఎంపీ దగ్గరికి వెళ్లి ఎంపీ ఫండ్స్ కింద ఎన్నో గ్రామ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం ఉంది .కానీ..అడిగి పని చేయించుకునే చేతగాక ..ఎంపీ ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ..ఆ నాయకులు పునరాలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక దళిత ఎంపీ కి అన్యాయం సంభవిస్తే బాసటగా నిలిచి ఉండేది పోయి . ఒక అగ్రకుల నాయకులకు మున్సిపాలిటీ కమిషనర్ వత్తాసుపలకడం చాలా బాధాకరం, విడ్డూరం కూడా.. ఇప్పటికైనా ..నిన్న మాట్లాడిన నాయకులు కళ్ళు తెరిచి నిద్రలేవాలని తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ.. మున్సిపల్ కమిషనర్ పై చర్య తీసుకునే వరకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మంచిర్యాల విభాగం పోరాటాలు చేస్తూనే.. ఉంటుందని మరొకసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. పైడిమల్ల నర్సింగ్ జిల్లా చైర్మన్, పొట్ట మధుకర్ జిల్లా అధికార ప్రతినిధి, దమ్మ నారాయణ ,సతీష్ ,ప్రకాష్ ,కమలాకర్ ,దమ్మ సునీల్, మేడ దయాకర్ ,రవి తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**వాస్తవం : వర్ధన్నపేట**

ఇటీవల బదిలీల్లో భాగంగా వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌కు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్‌రావును వర్ధన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ సంజయ్‌రావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధి .లో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు నూతన సీఐ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు సిల్వర్ కుమారస్వామి, తుమ్మల శ్రీధర్, సీనియర్ జిల్లా నాయకుడు తుమ్మల యాకయ్య, సర్పంచ్ మాలోత్ వెంకన్న, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా తిరుపతి, భూక్యా రాజేందర్ రాథోడ్, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఏరుకొండ వేణుగోపాలరావు, డివిజన్ అధ్యక్షుడు భూక్యా గోరా తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన

# పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో పోలీస్ కమిషనర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరంగా పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను పోలీస్ కమిషనర్‌కు అందజేశారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు ప్రజల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నేరుగా స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి,బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బస్వన్నపల్లికి నిఘా కవచం

**16 సీసీ కెమెరాలు ప్రారంభం**

**నేర నియంత్రణలో కీలక పాత్ర.. ప్రజల భాగస్వామ్యంతో భద్రతకు మరింత బలం**

**డీఎస్పీ ఎస్. మధుసూదన్**

**వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజా భద్రత, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక రక్షణ కవచాలుగా పనిచేస్తాయని కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ తెలిపారు. రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 16 నూతన సీసీ కెమెరాలను సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడంతో పాటు నేరాలు జరిగినప్పుడు ఫుటేజీ ఆధారంగా నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే సీసీ కెమెరాల ద్వారా నేరాల ఛేదన, నిందితుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల చొరవ అభినందనీయం..బస్వన్నపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చొరవ చూపిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామ ప్రజలను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.ఇతర గ్రామాలు కూడా బస్వన్నపల్లిని ఆదర్శంగా తీసుకుని సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రజలు--పోలీసుల సమన్వయంతో నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అప్రమత్తతే భద్రత..గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. రాత్రివేళల్లో ఇంటికి తాళం వేసి డాబాలపై నిద్రించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తాళం చెవులను బహిరంగ ప్రదేశాల్లో ఉంచవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గ్రామ ఆస్తిగా భావించి ప్రతి ఒక్కరూ సంరక్షించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు,సర్పంచ్,పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు,యువత,గ్రామస్తులు పాల్గొన్నారు


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190




## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

# ఒకరికి 3 రోజులు జైలు

**వాస్తవం : గోదావరిఖని**



రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ దీ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్‌డ్రైవ్ లో దొరికిన 3 వ్యక్తిని ప్రిన్సిపల్ జ్యూడిషల్ కోర్టు మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకట సచిన్ రెడ్డి ముందు హాజరుపరుచగా ఇద్దరు వ్యక్తులకు 20, 000 రూపాయల ఫైన్ వేయడం జరిగింది ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఫైన్ వేయడం జరుగుతుంది. ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు వీరిని కరీంనగర్ జిల్లా జైలు కు తరలించడం జరిగింది సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడపరాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది మరియు వాహనానికి సంబంధించిన పత్రములు మరియు టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మరియు రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పా టించాలని వాహనాన్ని అతి వేగంగా నడపరాదని ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ తెలియజేయడం జరిగింది.

## ఈస్ట్ వెంకట్‌రెడ్డి నగర్

# టెలిఫోన్ కాలనీ రోడ్డు పనులకు శ్రీకారం

**రూ.30 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం**



**మేడిపల్లి : వాస్తవం**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో ఈస్ట్ వెంకట్‌రెడ్డి నగర్ నుంచి టెలిఫోన్ కాలనీ వరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు. ఈ రహదారి పూర్తయితే ఈస్ట్ వెంకట్‌రెడ్డి నగర్, టెలిఫోన్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పాగుల దిలీప్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి ఆలయంలో

# గణపతి పూజలో సిఐ కట్ల రవీందర్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో గణపతి పూజా కార్యక్రమంలో సోమవారం చందుర్తి సిఐ కట్ల రవీందర్ కుటుంబంతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.సిఐ రవీందర్ ను సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి కమిటీ అధ్యక్షులు బాసెట్టి భాస్కర్ దంపతులు, ఆలయ అర్చకులు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**40 మందికి ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులురైతులకు ఉత్తమ సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్ స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్ల కోర్సు జిల్లాలోని 40 మంది అభ్యర్థులు పూర్తి చేసుకోగా, వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సర్టిఫికెట్లు పంపిణీ చేసి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. డీఏఈఎస్ఐ కోర్సు, లేదా ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్, వ్యవసాయంలో ఇన్‌పుట్ డీలర్ల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఒక సంవత్సరం డిప్లొమా ప్రోగ్రామ్ రూపొందించి, మేనేజ్ సంస్థ ఆద్వర్యంలో ఎస్ఏఎంఈటీఐ వారి నుంచి శాస్త్రవేత్తలు, అర్హత కలిగిన నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణా అందించారని తెలిపారు. వ్యవసాయ ఉత్పాదకతలో నేల ఆరోగ్యం - దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, ఇంటిగ్రేటెడ్ తెగులు నిర్వహణ పద్ధతులను నేర్చుకోవడం, వ్యవసాయ పనిముట్లు-పరికరాలు, యంత్రాలపై పరిచయం, విస్తరణ విధానాలు- పద్ధతులు, రైతులతో సమర్ధవంతంగా సంభాషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విత్తన ఉత్పత్తి - నిర్వహణను అర్థం చేసుకోవడం, నీటిపారుదల పద్ధతులను నేర్చుకోవడంపై శిక్షణ అందించారని వివరించారు. ఈ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, రైతులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

**జైన మందిరాన్ని సందర్శించి**

## ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్




**వాస్తవం : ఆందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని శివాజీ రోడ్ లోని జైన మందిరాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మందిరంలో దస్ లక్ష్మణ పరువు లో భాగంగా మంగళవారం నాడు సుగంధ దశమి పూజలో కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ ప్రసాద్ జైన్, సత్యనారాయణ, శ్రీనివాస్, దిలీప్, రాజు, సంతోష్, సంపత్, లఖన్ ప్రసాద్, కిట్టు, సుభాష్, మనోహర్ ప్రసాద్, స్థానిక జైన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అసలైన నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**'కల్పిత నాయకుడు' పుస్తకం ఒక పెద్ద కల్పితం : పల్లె శాంతిరాజ్**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



అసలైన నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి కన్వీనర్ పల్లె శాంతిరాజ్ అన్నారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యత, యువతలో చైతన్యం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 'కల్పిత నాయకుడు' పేరుతో అంబేద్కర్‌పై రాసిన పుస్తకం వాస్తవాలకు విరుద్ధంగా ఉందని, అది ఒక పెద్ద కల్పిత రచన అని పల్లె శాంతిరాజ్ పేర్కొన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది సత్యాలను ప్రచురించేందుకు ఉపయోగపడాలి కానీ, అసత్యాలను ప్రచారం చేసేందుకు కాదని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా అంబేద్కర్ యువజన సంఘం సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు, విద్య, ఉపాధి, సామాజిక చైతన్యం కోసం నిర్వహించిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, సీపీఐ పట్టణ కార్యదర్శి నవీన్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ యువజన సంఘం జనరల్ సెక్రెటరీ న్యాతరీ ఆదిత్య, ఆరేపెల్లి నరేష్, పల్లె క్రాంతి, మనోహర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల శాఖ అధ్యక్షులు, చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో సోమవారం బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రివర్యులు స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్మరణ స్తూపం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర ఫోటోకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సింగిల్ విండో మాజీ చైర్మెన్ తిప్పని శ్రీనివాస్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పోతరాజు నగేష్, గొల్లపల్లి హరిబాబు, దుమ్ము అంజయ్య, మొగిలే రవి, గుడిసె రమేష్, దీకొండ తిరుపతిరావు, నలుమాసు రవీందర్ రెడ్డి, మర్రి రాములు, తదితరులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు చిలుక దేవరాజం, నడిగట్ల అశోక్, అడ్డగట్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి ఆవరణలో సబ్‌స్టేషన్ వద్దు

**ప్రజావాణిలో అధికారులకు వినతి**

**వాస్తవం : మాడుగులపల్లి**



మాడుగులపల్లి మండలం దాచారం గ్రామ శివారులోని శ్రీ గంగమ్మ తల్లి దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వెంటనే వేరే ప్రాంతానికి తరలించాలని యాదవ సంఘం నాయకులు గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు ఈ విషయమై సోమవారం నిర్వహించిన మండల ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజావాణి అధికారికి వినతిపత్రం సమర్పించారు అనంతరం విలేకరుల సమావేశంలో యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ దాచారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 507 లోని భూమిని గత కొన్నేళ్లుగా ఆక్రమణలకు గురికాకుండా గ్రామ పెద్దలమంతా కలిసి కాపాడుకుంటూ వస్తున్నామని తెలిపారు అదే స్థలంలో శ్రీ గంగమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకుని, ప్రతి సంవత్సరం గ్రామం తరపున అత్యంత వైభవంగా గంగమ్మ జాతర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జాతర పండుగల సమయంలో వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివస్తారని, ఇక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు భక్తుల రద్దీని, దేవాలయ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని సబ్‌స్టేషన్‌ను ఇక్కడ కాకుండా గ్రామంలోని ఇతర ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలని కోరారు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి దేవాలయ స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పిల్లి నాగరాజు, బుర్రి మల్లయ్య, బుర్రి సైదులు, బెల్లి సతీష్, బుర్రి వంశీ, బుర్రి సతీష్, బుర్రి సందీప్, జక్కలి శంకర్, బెల్లి కిరణ్, నూకల సైదులు, లోడంగి వెంకన్న, నల్లబోతు నాగరాజు, కొత్త శంకర్, సింగం శివ, జక్కలి సతీష్, బుర్రి సతీష్, నల్లబోతు సైదులు, మొకిరాల నాగయ్య, నూకల వెంకన్న, సింగం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

**ఏఎంసి కమిటీ నియామకం**



**వాస్తవం : చందుర్తి**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చందర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశమైఏఎంసీ కమిటీ నియమించారు. ఈ కార్యక్ర మాలకు ముఖ్య అతిథులుగా రామన్నపేట సర్పంచ్ పోతరాజు భారతి- నాగేష్, తిమ్మాపూర్ సర్పంచ్ కాపిల శంకర్, ఉప సర్పంచ్ ఉపసర్పంచ్ ఎడ్ల హరీష్ హాజరయ్యారు. అంగన్ వాడీ లెవెల్ మాంటింగ్ కమిటీ ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలను సమతుల్యం తీసుకురావడానికి తల్లులకు ఎలాంటి సూచనలు ఇవ్వాలి అనే విషయాలపై ప్రతి రెండు నెలలకు ఒకసారి ఏఎంసీ సమావేశంలో నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు గంగాజల, మంజుల, ఆశా వర్కర్‌లు, తల్లులు పాల్గొన్నారు.

# వాలిబాల్, ఖో-ఖో క్రీడల నిర్వహణకు సింగిరెడ్డి పద్మారెడ్డి ఆర్థిక సహాయం

**బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్**

**20,000/-రూపాయలను ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్‌కు అందించిన సింగిరెడ్డి**

**అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి**

**మేడిపల్లి : వాస్తవం**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ఎస్.జి.ఎఫ్ ఘట్కేసర్ జోన్ ఆధ్వర్యంలో అండర్--14, అండర్--17 బాలబాలికల వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్‌ను సెప్టెంబర్ 22,23 తేదీలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వహణ, క్రీడాకారులకు మేమేంటోల నిమిత్తం మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి 20,000/- రూపాయల విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అశోక్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు దొరికినట్లు సరైన అవకాశాలు లేక చాలామంది క్రీడాకారులు మరుగున పడిపోతున్నారని, అలాంటి వారి కోసం వాలీబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆకాంక్షించారు. అందరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని విద్యార్థులందరూ సెలక్షన్స్ లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బావి భారత క్రీడాకారులను తయారు చేయడం కోసం క్రీడల నిర్వహణ, జ్ఞాపకాల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు క్రీడల నిర్వహణకు విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

**కొత్త పట్టాదారు పాస్‌బుక్ పొందిన**

## రైతులకు రైతు గుర్తింపు కార్డులు

**కొత్తగా పాస్‌బుక్ పొందిన రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి**

**మండల వ్యవసాయ అధికారి నాగార్జున**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



పెద్దపల్లి, సెప్టెంబర్ 21: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులకు రైతు గుర్తింపు కార్డులు పొందే అవకాశం కల్పించినట్లు పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు. 2025 సెప్టెంబర్ నుంచి 2026 ఆగస్టు వరకు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులతో పాటు, గతంలో రైతు గుర్తింపు కార్డు పొందని రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన రైతులు తమ సం బంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతు వేదికలో లేదా మీ-సేవ కేంద్రం ద్వారా రైతు గుర్తింపు కార్డు కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రైతు గుర్తింపు కార్డు ద్వారా ప్రభుత్వం ఇటీవల అందుబా టులోకి తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్‌లో ఎరువులను బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకా కుండా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే వివిధ రాయితీలు, వ్యవసాయ ప్రయోజనా లు పొందేందుకు రైతు గుర్తింపు కార్డు అవస రమయ్యే అవకాశం ఉన్నందున అర్హులైన రైతులు ఎలాంటి ఆలస్యం చేయకుండా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున కోరారు.

# గణేష్ మండప నిర్వాహకులకు పోలీసుల అవగాహన

**శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి: ఏసీపీ జి. గజ్జి కృష్ణ**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**




పెద్దపల్లి: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి సాయి గార్డెన్‌లో పెద్దపల్లి రూరల్ ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏసీపీ జి.గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, డీజే వినియోగం, గణేష్ ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నిర్వాహకులకు అధికారులు అవగాహన కల్పించారు. ఉత్సవాల సందర్భంగా పోలీసులకు నిర్వాహకులు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్వేత, పోలీసు సిబ్బందితో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా 'నాలుగు రకాల' చెత్త సేకరణ

**వాస్తవం : భూపాలపల్లి**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా రేపటి నుంచి చెత్తను నాలుగు రకాలుగా విభజించి సేకరించే విధానాన్ని అమలు చేయనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. జిల్లాలోని గ్రామాలు, పట్టణాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నివాసాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో చెత్తను సక్రమంగా వేరు చేయకపోవడంతో వ్యర్థాల నిర్వహణతో పాటు షెడ్లలో కంపోస్టు తయారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇకపై ప్రతి ఒక్కరూ చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి నిర్దేశిత డస్ట్‌బిన్లలో వేయాలని సూచించారు. తడి చెత్త, జీవ వ్యర్థాలను పచ్చ డస్ట్‌బిన్‌లో, పొడి చెత్త, పునర్వినియోగానికి పనికివచ్చే వ్యర్థాలను నీలం డస్ట్‌బిన్‌లో, శానిటరీ వ్యర్థాలు, ప్యాడ్లు, డైపర్లు తదితరాలను ఎరుపు డస్ట్‌బిన్‌లో, ఆసుపత్రుల నుంచి వెలువడే వైద్య వ్యర్థాలను నలుపు డస్ట్‌బిన్‌లో వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని కోరారు. విద్యార్థులకు చెత్త విభజనపై అవగాహన కల్పించడంతో పాటు, వారి ద్వారా తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించేలా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని విజయలక్ష్మి సూచించారు. ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలను సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, నిర్దేశిత ఏజెన్సీల ద్వారా సురక్షితంగా తరలించేలా



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య వ్యర్థాలను సాధారణ చెత్త సేకరణ వాహనాల్లో తరలించరాదని స్పష్టం చేశారు. నాలుగు రకాల చెత్త విభజన విధానం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

### కాళ్లకల్ ఏఏఈగా రాజ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

**వాస్తవం : మనోహరాబాద్**

మండలంలోని కాళ్లకల్ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అదనపు సహాయక ఇంజనీర్ ఎన్.వి. రాజ్‌కుమార్ తెలిపారు.సోమవారం ఆయన కాళ్లకల్ ప్రాంత ఏఏఈగా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టారు.విద్యుత్ సరఫరాకు సంబంధించి వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజ్‌కుమార్ పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి, వారి అవసరాలకు అనుగుణంగా సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు.విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.రాజ్‌కుమార్ గత ఏడాది జూలై 22వ తేదీ నుంచి సికింద్రాబాద్ నిర్మాణ విభాగంలో అదనపు సహాయక ఇంజనీర్‌గా విధులు నిర్వహించారు.కాళ్లకల్ ప్రాంతానికి అదనపు బాధ్యతలు కూడా చేపట్టి సేవలందించారు. తాజాగా కాళ్లకల్‌కు బదిలీ కావడంతో ఇక్కడ పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించారు.ప్రజల నుంచి వచ్చే సూచనలు,సమస్యలను పరిగణనలోకి తీసుకుని విద్యుత్ సేవలను



మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. విధుల నిర్వహణలో వినియోగదారులు,ప్రజలు సహకరించాలని కోరారు.కాళ్లకల్ ప్రాంతంలో విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి సహకరించాలని సూచించారు.పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించిన తనకు ప్రజలు, వినియోగదారులు,పాత్రికేయ మిత్రులు సహకారం,సూచనలు అందించాలని రాజ్‌కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# గ్రీన్‌చానల్లో నిధులిస్తున్నా

# పనులు వేగంగా జరగట్లేదేం!?

### రాబోయే నెల రోజులూ 24 గంటలూ పని

### వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిపై

### సీఎం రేవంత్ సమీక్ష

**వరంగల్ :** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి గ్రీన్ చానల్‌లో నిధులు మంజూరు చేస్తున్నా పనులు వేగంగా ఎందుకు జరగడం లేదని అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే 30 రోజులూ 24 గంటలూ పనులు జరగాలని, ఆ మేరకు వర్క్ షెడ్యూల్ తయారు చేసుకుని ముందుకు వెళ్లాలని నిర్దేశించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంపై సోమవారం రాత్రి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎంవో అధికారులు నిరంతరం క్షేత్రస్థాయికి వెళ్లి సమీక్ష చేయాలని, ప్రత్యేక అధికారులను నియమించి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ప్రతి పనికి ఒక ప్రత్యేక అధికారికి బాధ్యత అప్పగించాలని, ఇక నుంచి ప్రతి రోజు కలెక్టర్ ఆస్పత్రి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.సనత్ నగర్ టిమ్స్ తరహాలో వరంగల్‌లోనూ త్వరలోనే ఓపీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని, ఆస్పత్రి చుట్టూ మంచి వాతావరణం ఉండేలా పరిసరాల్ని తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే, సనత్ నగర్ టిమ్స్‌లో తక్షణమే స్టాఫ్ క్వార్టర్స్ పనులు ప్రారంభం కావాలన్నారు. ఆస్పత్రి నిర్వహణను ఏజెన్సీకి అప్పగించాలని నిర్దేశించారు. వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీని భారీ నిధులతో నిర్మిస్తున్నందున పనులను పకడ్బందీగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్ అభివృద్ధి పనులపై సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లను కలుపుతూ రోడ్ కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని, విమానాశ్రయం వరకూ కనెక్టివిటీ ఉండాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేయాలని, టూరిజంపై దృష్టి సారించాలని నిర్దేశించారు. విమానాశ్రయం



ప్రారంభమయ్యాక భద్రకాళి, రామప్ప ఆలయాలకు భక్తుల సంఖ్య పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని సౌకర్యాలతో పెద్ద బస్ టెర్మినల్ కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# హెల్త్ ఇన్నోవేషన్స్ కేంద్రంగా తెలంగాణ

- టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- కొత్త తరహా ఆలోచనలకు అండగా ప్రభుత్వం
- ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**జనోదయ, హైదరాబాద్, సెప్టెంబర్ 21:**

దేశంలోనే హెల్త్ ఇన్నోవేషన్స్ కు ప్రధాన కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఐటీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలు, స్టార్టప్‌ల సామర్థ్యాలను హెల్త్ కేర్‌తో సమర్థవంతంగా అనుసంధానం చేసే కాంప్రహెన్సివ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీ-హబ్ లో 'బియాండ్ నంబర్స్ -- ప్రెసిషన్ ఫినోటైపింగ్ ఇన్ డయాబెటిస్ అండ్ మెటబాలిక్ కేర్' అనే అంశంపై 'హోమా సీఎంఈ 2026' పేరిట నిర్వహించిన జాతీయ సదస్సును మంత్రి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు మెడిసిన్‌ను టెక్నాలజీతో మిళితం చేస్తున్నామన్నారు. మారుతున్న ఆ



ధునిక జీవనశైలి కారణంగా డయాబెటిస్, ఇతర మెటబాలిక్ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. వీటిని కేవలం సాంప్రదాయ వైద్య విధానాలతోనే కాకుండా, లైఫ్ స్టైల్ డేటాను విశ్లేషించడం ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవకాశముందన్నారు. ఈ తరహా దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాలన్నారు. రాబోయే రోజుల్లో హెల్త్ కేర్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించే కొత్త ఆలోచనలకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసానిచ్చారు. ప్రజారోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు వైద్య నిపుణులు, పరిశోధకులు, సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యు లు డా. ముద్దు సురేంద్ర నెహ్రూ రచించిన 'ది న్యూ పారాడైమ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రప ంచంలోనే తొలి ఉచిత మెటబాలిక్ కాలిక్యులేటర్ యాప్ 'మెట్రిక్ ఎక్స్ ప్లోరర్'ను ప్రారంభించారు. 'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)' పేరిట ప్రభుత్వ ఆసు పత్రుల నుంచి ఎంపిక చేసిన 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్‌ను అందించే కార్యక్రమానికి కూడా మంత్రి శ్రీకారం చుట్టారు.

# స్వచ్ఛత-మన బాధ్యత




**వాస్తవం : చిగురుమామిడి**

మండలంలోని గాగిరెడ్డిపల్లెలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యమనే ఉద్దేశంతో గ్రామంలో నిరంతరం పారిశ్యుద్ధ పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశ్యుద్ధ కార్మికుల పాత్ర చాలా గొప్పదన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశ్యుద్ధ కార్మికుల సేవలు ఎంతో విలువైనవన్నారు. వారు ప్రతిరోజూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా గ్రామంలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ కాలనీలను కాపాడుతున్నారని కొనియాడారు.పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశ్యుద్ధ కార్మికుల సేవలను గుర్తించి వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్, వెంకటేశం గౌడ్,అన్నవేణి శ్రీనివాస్,మానస,మంజుల,రమ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సంపత్,పారిశ్యుద్ధ కార్మికులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేవలం 200 రూపాయలకే మెరుగైన వైద్యం

### మారుమూల గ్రామంలో ఆదర్శ వైద్యుడు

### పేదల పాలిట దేవుడిగా డా.పి.విజయ కుమార్

**వాస్తవం : రామగిరి**



నేటి రోజుల్లో వైద్యం వ్యాపారంగా మారిన వేళ,మారుమూల గ్రామంలో పేద ప్రజల కోసం కేవలం రూ.200 లకే ఎంతో నిబద్ధతతో,అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు ఒక ఆదర్శ వైద్యుడు–డా.పి.విజయ కుమార్,ఎంబీబీఎస్,ఎఫ్ సి జి పి .డబ్బు కోసం కాకుండా సేవా దృక్పథంతో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ,చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎంతో ఆప్యాయంగా,ఓపికగా పరీక్ష చేసి వైద్యం అందిస్తున్నారు.ఆయన నిరాడంబరత, నిబద్ధతకు ఈ ఫోటోనే నిదర్శనం.ఒక చిన్నారిని సొంత మనవరాలీగా దగ్గరకు తీసుకుని పరీ క్షిస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది.ఖరీదైన కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళ్లలేని నిరుపేదలకు డా.విజయ కుమార్ కొండంత భరోసా.ఆయన అందిస్తున్న తక్కువ ఫీజుకే మెరుగైన వైద్యం పేద ప్రజలకు వరంగా మారింది.ఇలాంటి మంచి వైద్యులు సమాజాని కి ఎంతో అవసరం అని గ్రామ ప్రజలు,ప్రముఖులు కొనియాడుతున్నారు.నిజంగా వైద్యో నారాయణో హరి అనే మాటకు నిలువెత్తు నిదర్శనం డా.పి. విజయ కుమార్.

### అంకుసాపూర్‌లో

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**వాస్తవం : తంగళ్ళపల్లి**

అంకుసాపూర్ గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమంకళాకారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బ్యాంక్ సిబ్బందిడిజిటల్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించే విధానాలు, ఆర్థిక లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించిన కళాకారులూ ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆలీ, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాసరెడ్డి,వార్డు సభ్యులు సావణపల్లి బాలయ్య, రేగుల రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ రాజయ్యతో పాటు పలువురు గ్రామస్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల ఆస్తుల వద్దకు బీఆర్ఎస్

**హైదరాబాద్, సెప్టెంబరు 21 :** బీఆర్ఎస్ కీలక నేతలు భారీగా ఆస్తులు కూడబెట్టారంటూ వారి ఫాం హౌ స్‌ల వద్దకు వెళుతున్న అధికార కాంగ్రెస్ నేతల చర్యలకు.. ప్రతిపక్ష పార్టీ కౌంటర్ ప్లాన్ సిద్ధం చే స్తోంది. తాము కూడా కాంగ్రెస్ కీలక నేతల ఆస్తు ల వద్దకు వెళ్లాలని యోచిస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌస్ వద్దకు బస్సుయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు.. ఆ తరువాత వరుసగా కేటీఆర్, హరీశ్‌రావు, పార్టీ ఇతర ముఖ్యనేతలకు చెందిన వ్యవసాయ క్షేత్రాలకు వెళుతుండడం తెలి సిందే. అక్కడ ఆయా ఫాంహౌస్‌ల లోపలికి వెళ్లేం దుకు ప్రయత్నించడం, మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ కూడా కౌంటర్‌గా ఇదే కార్యక్రమం చేపట్టేలా వ్యూ హం రచిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతల ఫాంహౌస్‌లు, ఇతర ఆస్తుల వివరాలను సేక రించి.. వారితరహాలో బస్సు యాత్ర చేపట్టాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ నేతల్లో ఎవరెవరికి ఎక్కడెక్కడ ఆస్తులున్నాయి? ఎక్కడ ఫాంహౌస్‌లు ఉన్నాయి? ఆయా ప్రాంతాలకు బస్సుయాత్ర ద్వారా వెళ్లే అవకాశం ఉందా? అనే అంశాలపై వారు సమాలోచన చేస్తున్నట్లు తెలు స్తోంది.ఈ మేరకు సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. పార్టీ ముఖ్యనేతలతో సమావేశమై చర్చించినట్లు తెలిసిం ది. బస్సుయాత్ర చేపట్టేందుకు ప్రాథమికంగా కార్యా చరణ రూపొందిస్తున్నట్లు, వచ్చే వారం, పది రోజు ల్లో ఈ కార్యక్రమం చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# భూ భారతి రీ-సర్వే పై అవగాహన సదస్సు

**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండల లోని రాజాపూర్ గ్రామంలో సోమ వారం భూభారతి రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ కే. సురేఖ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే (ఏడి) కిషన్ రావు, మండల సర్వేయర్ మనోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రీ-సర్వే పై రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, సర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పట్టాదారుడికి భూ విస్తీర్ణం , సరిహద్దుల మ్యాప్ , భూధార్ నెంబర్ ను కేటాయించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి భూమికి సంబంధించిన సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతులందరూ అధికారులకు సహకరించి తమ భూముల వివరాలను సరిచూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంకటి రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి , ఆర్ ఐ





రాములు, ఉప సర్పంచ్ రజని, జిపిఓ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఈఓ రాజ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

**వాస్తవం : హుస్నాబాద్**

మండల న్యాయ సేవాధికారి సంస్థ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు హుస్నాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిద్దిపేట జడ్జ్ కే సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇందులో భాగంగా నార్కోటిక్ డ్రగ్ అండ్ సైకో ఫ్యాట్రిక్ సబ్ స్టాన్సెస్ (ఎన్ డి పి ఎస్) యాక్ట్ 1985 గురించి విద్యార్థులకు వివరించారు. ఏ వ్యక్తి అయినా డ్రగ్ వాడినా, డ్రగ్ కలిగి ఉన్నా, డ్రగ్ అమ్మినా, డ్రగ్స్‌కు సంబంధించి ఏ విధమైన ఇల్లీగల్ ఆక్టివిటీస్ లో పాల్గొనిన సుమారుగా 6 నెలల నుండి 10 సంవత్సరాల నాన్ బెయిలబుల్ జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని చెప్పారు. విద్యార్థులు జీవితాన్ని సర్వనాశనం చేసుకున్న వారు అవుతారని, తద్వారా కుటుంబాలు నాశనం అవుతాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ హుస్నాబాద్ ప్రమిద మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి పౌరులని, మంచిగా చదువుకొని వివిధ రంగాలలో, వివిధ హోదాలలో స్థిరపడాలని పేర్కొన్నారు. కానీ యువత డ్రగ్స్ కు బానిసలై, పెడదారి పట్టి, జీవితాలు నాశనం




కావడంవల్ల చివరికి దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ, కళాశాలలో ఆంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేశామని విద్యార్థులంతా ఆంటీ డ్రగ్ సోల్జర్స్ గా అందులో చేరారని, డ్రగ్స్ బారిన పడమని, డ్రగ్స్ జోలికి వెళ్ళమని, డ్రగ్స్ మా కుటుంబాల్లోకి రానివ్వమని, డ్రగ్స్ ను సమాజం నుండి తరిమి వేయాలని, నిషాముక్త్ భారత్ వైపు అడుగులు వేయాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ ఇన్చార్జ్ డాక్టర్ పి.బాలరాజు, కుమారస్వామి, విజయ, వి.శ్రీనివాస్, సిహెచ్ రమేష్, జి. శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి విద్యార్థులకు ఫ్యూచర్ స్కిల్స్ పై అవగాహన

**నిర్మల్ జిల్లా : వాస్తవం**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని వాసవి యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు భవిష్యత్ కార్యచరణపై ప్రముఖ వైద్యులు సురేష్ అల్లాడి మరియు సుధీర్ సంద్ర సైకాలజిస్టు తో అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. అల్లాడి సురేష్ ప్రసంగిస్తూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటమే గాక సమాజంతో పాటు కలిసి నడవాలని సూచించారు. ఒత్తిడి లేకుండా చదవాలని భవిష్యత్ ను కాంక్షించాలన్నారు. ఏదైన అంశాన్ని సంతోషంగా నేర్చుకోవాలి మనచుట్టు ఉన్న పరిసరాలు, స్నేహితులతో, కుటుంబంతో మమేకమవుతు ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు. డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లను దరిచేరనీయకుండ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మంచి ఆహారపు అలవాట్లు, మంచినిద్ర, కల్గియుండాలని చిన్న చిన్న విషయాలకు ఎక్కువ ఆలోచించడం మంచిది కాదన్నారు. మనల్ని మనం తక్కువ అంచన వేసుకోవడం సరికాదని ఎక్కువ సమయం కుటుంబంతో గడపాలని నైతిక విలువలు



అలవర్చుకోవాలి సమయాన్ని సరిగా వినియోగించుకోవాలి లక్ష్యసాధన, ఆచరణ సమస్య పరిష్కారం చేసుకోవాలి. ఒక విషయాన్ని పునరావృతం అభ్యాసం, పరిక్షించుకోవడం ద్వార ఎక్కువ కాలం గుర్తించుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో వాసవి విద్యా సంస్థల సెక్రటరీ జగదీష్ రెడ్డి, కరస్పాండెంట్ పోతారెడ్డి, అడ్వైజర్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ వీ.రాజ్ కుమార్, శ్రీనివాస్ శెట్టి శైల జాయ్ సన్ సుహాసిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**వాస్తవం : తిరుమలగిరి**

స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమ శిఖరం,బహుజన రాజ్యాధికార స్వాప్నికుడు,ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని తిరుమలగిరి మండల కేంద్రం పూలే - అంబేద్కర్ చౌరస్తాలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఆయన చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి ఆయన దేశా నికి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు మరియు సమాజం లో ఉన్న అందరికీ రాజ్యాంగ ఫలాలు, హక్కులు సమానా భాగాలుగా అందేందుకు ఆయన చేసిన పోరాటాలు చిర స్మరణీయమని స్మరించుకొన్నారు.

## మద్దూరు నూతన ఎంపీడీవోగా
# సీహెచ్. శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ
### గత ఎంపీడీవో రామ్ మోహన్ దేవరకద్రకు బదిలీ



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) సీహెచ్. శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మద్దూరు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన రామ్ మోహన్ మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న చిలుముల శ్రీనివాస్ బదిలీపై మద్దూరుకు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గత ఎంపీడీవో రామ్ మోహన్, నూతన ఎంపీడీవో శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ మంజుల, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, టైపిస్ట్ రాజశేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీలకు
# ఎంపికైన విద్యార్థులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, కోకో టోర్నమెంట్ తో పాటు సెలక్షన్ లు జరిగాయి. రాజేంద్రనగర్ మండల్ నుంచి ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన జట్లకు రాజేంద్రనగర్ మండల ఇంచార్జ్ గంగానాయక్, మాజీ ఇంచార్జ్ బాలస్వామి రెడ్డి, జ్యోతి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల పీటీలు వెంకట్, సురేష్, మహేందర్, తరుణ్, ప్రకాష్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం



# జిల్లా పోలీస్ కార్యాలయంలో గణనాథునికి పూజలు

**భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే దంపతులు పూజలు**

**వాస్తవం : సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్ఠాపించిన గణపతికి సోమ వారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే దంప తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక మండపం ముందు అన్నదానం కార్యక్రమం నిర్వహించా రు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే మాట్లాడు తూ.. విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి సౌభా గ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బ ంది చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతి ని ప్రార్థించినట్లు తెలిపారు.గత ఏడు రోజులుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమ జ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శోభాయాత్రను ప్రా రంభించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి వీడ్కోలు పలికారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో సహకరించిన పోలీస్ అధికా రులు,సిబ్బంది,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అభి నందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ లు, సిఐ లు, ఆర్ఐ లు,ఎస్ఐ లు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్



**వాస్తవం : తిరుమలగిరి**

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేర కు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం 5వ వార్డులో లబ్ధిదారురాలైన దూలం రమాదేవికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కౌన్సిలర్ తిరుమణి యాదగిరి అంద జేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ లో పేదల వైద్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నిరుపేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందన్నారు.ప్రైవేట్ ఆసుపత్రు లలో వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతు న్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియా డారు.చెక్కు అందుకున్న లబ్ధిదారురాలు రమాదేవి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే మందుల సామెల్‌కు కృత జ్ఞతలు తెలియజేశారు.

## గౌరవెల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్

# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**అధికారులు ఆదేశించిన మంత్రి పొన్నం**

**వాస్తవం : హుస్నాబాద్**



గౌరవెల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ ప్రక్రియ వేగంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాదు లోసోమవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి సంజయ్ జాజులు జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందులో గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ని భూసేకరణ ప్రక్రియ వేగంగా జర గాలని మంత్రి పొన్నం చెప్పడంతో ప్రాధాన్యత సంతరించు కుంది.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ,సిద్దిపేట జిల్లాలోని గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాల్వ ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.250 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందని, భూ సేకరణ ప్రక్రియ ప్రా రంభమై, రైతులు కూడా భూమిని ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. త్వరగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకర ణ పూర్తయితే కాల్వలను నిర్మించడానికి ముందే టెండర్ ప్రక్రియ కూడా చేపట్టాము కాబట్టి రెవెన్యూ అధికారులు రై తులను సంప్రదించి త్వరగా భూసేకరణ పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ గౌరవెల్లిప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ వేగంగా జరిగేలా ప్రత్యేకం గా పర్యవేక్షించాలని ఆదేశించారు. సేకరించిన భూమిలో కాలువల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లను కూడా ముంద స్తుగా చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా తపాస్పల్లి రిజర్వా యర్ పెండింగ్ భూసేకరణ కూడా వేగంగా జరిగేలా చూ డాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హేమా వతి మాట్లాడుతూ, జిల్లాలో గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్, మరియు తపాస్ పల్లి రిజర్వాయర్ ల పెండింగ్ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ లక్ష్మీ కిరణ్( రెవిన్యూ ), ఇరిగేషన్ అధికారుల పాల్గొన్నారు.

**వినాయక చవితి ఉత్సవాలను**

## ప్రశాంతంగా నిర్వహించాలి



**వాస్తవం : మద్దూరు**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో మద్దూరు ఎసై అసిఫ్ సమావేశం నిర్వహిం చారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించే దుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై నిర్వాహకులకు అవ గాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ. .ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రత లకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవాలను నిర్వహిం చాలని సూచించారు.గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపా రు.ఉత్సవాల సమయంలో ప్రజలు, భక్తుల రాకపోకలకు ఇ బ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా నిబం ధనలను పాటించాలని సూచించారు. పోలీసు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తూ వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రజ ల సహకారంతో ఉత్సవాలు సోదరభావం, భక్తిశ్రద్ధలతో ప్ర శాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని సమావేశంలో సూచించారు.

# వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి విరాళం

**వాస్తవం: వేములవాడ**



దక్షిణా కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం వరంగల్ పెరికవాడకు చెందిన అంచూరి నర్మద, వారి కుమారుడు లోకేశ్వర్, కుమార్తె భవాని లు రూ.1,00,021 నగదును సోమవారం ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ నరాల రాజకుమార్ లకు విరాళం అందించారు.అనంతరం, భక్తులు శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకు లు, వేద పండితులు వారికి వేదాశీర్వచనంతో పాటు శ్రీవారి లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# కుమారుడి జన్మదినం.. రూ.5వేల నోట్ పుస్తకాల పంపిణీ

**వాస్తవం : రామగిరి**




రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్‌లోని సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సోమ వారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేశారు.ఓసీ పీ-3 ఉద్యోగి, పోతనకాలని కి చెందిన పోలు నాగరాజు- మమతల కుమారుడు రియాన్ష్ 4వ జన్మదిన వేడుకలు పా ఠశాలలో నిర్వహించారు.నాగరాజు స్నేహితుడు శనిగరపు పో చయ్య సతీమణి మారేపల్లి ఈశ్వరి ఈ పాఠశాలలో హెచ్ఎం గా పనిచేస్తున్నారు.దీనితో నాగరాజు తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా రూ.5వేల పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మారేపల్లి ఈశ్వరి, శనిగరపు పోచయ్య,పాఠశాల ఉపాధ్యాయులు బొద్దు సతీష్ పాల్గొన్నారు.